# స్వర్ణ భారతి  ప్లే స్కూల్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

## ప్రాథమిక విద్య  విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు

## –మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,కొత్తగూడెం మున్సిపాలిటీ  పరిధిలోని ఎస్సిబీ నగర్ నందు గల స్వర్ణ భారతి హై స్కూల్ నందు  ప్రాథమిక విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సభను ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని ఆమె మాట్లాడుతూ ప్రాథమిక విద్య విద్యార్థి జీవితానికి పునాది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి. రాహుల్  , విద్యార్థుల తల్లిదండ్రులు ,స్కూల్ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు .

# జే.వి.ఆర్  సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలి.

## ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్.




కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో డీ.జీ.ఎం సోమశేఖర్ ను కలిసిన కొత్తగూడెం ఏరియా  వైస్ ప్రెసిడెంట్ రజాక్. వైస్ ప్రెసిడెంట్ రజాక్ , ఐఎన్టీయూసీ బృందం సి.హెచ్.పి వర్కింగ్ ప్లేస్ లను సందర్శించి ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న జే.వి.యర్ సి.హెచ్.పి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐ.ఈ.డి నామ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. యాక్టింగ్ ప్రకారం ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని కోరారు.ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా పిట్ హెడ్ బాత్రూంలు , బైక్ పార్కింగ్ షెడ్ , ఆఫీస్ స్టాఫ్ ఫర్నిచర్ , క్యాంటీన్ ఫర్నిచర్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు రెస్ట్ హాల్స్ సౌకర్యం ,లాకర్ సదుపాయం కల్పించాలని కోరారు.ఉద్యోగులను సైలో బంకర్ నుండి సి.ఆర్.సి తీసుకెళ్ళుట కొరకు కన్వినెన్స్ వాహనాలను సర్దుబాటు చేయాలని  సైలో బంకర్ కు సంబంధించిన లిఫ్ట్ ను వెంటనే మరమ్మతులు చేపించాలని కోరారు. సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులను ఘనంగా రిటైర్మెంట్ సన్మానం చేయుటకు ఓపెన్ స్టేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు , సీతారామరాజు , బాలాజీ  , కోటేశ్వరరావు నాయకులు రామకృష్ణ , రమేష్ , వెంకన్న , నాగేందర్ రావు , వెంకటేశ్వర్లు , నవీన్ , రత్నాకర్ , మురళి , రమేష్ , నగేష్ , మోహన్  ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు

# ఛలో వరంగల్ సభ కు నిధుల సేకరణ కోసం హమాలి గా మారిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ‘







మణుగూరు ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 17 : మణుగూరు పట్టణం లో వరంగల్ సభకు భద్రాచలం, పినపాక నియోజకవర్గం నుంచి పార్టీ కార్య కర్తలను తీసుకువెళ్ళేందుకు నిధులు సమకూర్చడంలో భాగంగా...తానే ఒక సామాన్య హమాలి కూలీగా మారి పట్టణంలో ఎస్ కే టి వివిధ షాపులలో బియ్యం బస్తాలు, ఎలక్ట్రానిక్ షాపులు వస్తువులు, మోసిన రేగా కాంతారావు ,, ఈ దృశ్యాలు మట్టణంలో ప్రజలందరిని ఆకట్టుకున్నది , రజితోత్సవ భారీ బహిరంగ సభకు ఆర్థిక అవసరాల నిమిత్తం ఒక్కరోజు కూలీ పని చేసి 500 నగదు సంపాదించిన బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

# సందడిగా గాయత్రి డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు....

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క .నీరజ్(ఎన్ 45 న్యూస్): రెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం  పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే



దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.















# 'నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు గదులను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే"" "









మణుగూరు ఎన్ 45 న్యూస్ ఏప్రిల్ 17:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామంలో 15 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం పాఠశాల గదులను పరిశీలించారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించడం చాలా సంతోషకరమని ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యం కొరకు వందల కోట్లు నిధులు సమకూర్చిందని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది విద్య మాత్రమే అని తెలియజేశారు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి మీ కుటుంబాలకి దేశానికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటి గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలియజేశారు . అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్య నైపుణ్యాన్ని పరిశీలించారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పలు సమస్యలను పాయం కి తెలియజేయగ తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు .ఈ కార్యక్రమానికి మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు , ఎంఈఓ నాగజ్యోతి, ఐటీడీఎ డి ఈ మధుకర్ , ఏ ఈ, ప్రసాద్ రావు , ఎం పీ ఓ ,వెంకటేశ్వర్లు , ప్రభుత్వ అధికారులు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో "యు నెక్స్ట్ " అనే కార్యక్రమం ద్వారా శిక్షణ పూర్తి.




పాల్వంచ- పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఇన్ఫోసిస్ - ఉన్నతి అనే సంస్థ "యు నెక్స్ట్ " అనే కార్యక్రమం ద్వారా డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగానికి అవసరమయ్యే అన్ని రకాల నైపుణ్యాలను రోజుకు మూడు గంటలు చొప్పున 30 రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది. దీని ద్వారా 21 విద్యార్థులు ఈ శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా చాలా నైపుణ్య అభివృద్ధి జరిగిందని, మాలో ఆత్మవిశ్వాసం పెంపొందిందని శిక్షణ పొందిన విద్యార్థులు తెలియజేశారు. ట్రైనర్ అభిషిక్త్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో పూర్తి చేశామని, ఈ శిక్షణలో విద్యార్థులు ఎంతో ఆసక్తితో నేర్చుకున్నారని తెలియజేశారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ గారు మాట్లాడుతూ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. కెరియర్ గైడెన్స్ మరియు ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. అరుణ కుమారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ మేళాలు నిర్వహిస్తూ, పోటీ పరీక్షలపై అవగాహన కల్పిస్తూ, ఉద్యోగ నైపుణ్యాల అభివృద్ధి కోసం శిక్షణ కార్యక్రమాలు రూపొందిస్తున్నామని కాబట్టి ఈ కళాశాలలో చేరి ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సభ్యులు కోటగిరి రాంబాబు, డాక్టర్ జె మాధవి, రమేష్, డాక్టర్ వి కామేశ్వరరావు, డాక్టర్ స్వరూప రాణి, డాక్టర్ కొండలరావు, పి శ్రీనివాసరావు, పారెల్లి శ్రీనివాస్, మాధవి, శ్రీదేవి, బాబ్జి, శ్రీనివాస్, ధర్మారావు, డాక్టర్ కాళేశ్వరరావు, విజయ ప్రసాద్, విమల, దీపిక, కావ్య, పర్వీన్, కరిమ, రాజ్ కుమార్ తదితర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలి




ఇల్లందుఎన్ 45 న్యూస్- ఇల్లందు పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. .ఇల్లందు డిఎస్పి చంద్ర భాను ఆదేశానుసారం గోవింద్ సెంటర్ లో ఇల్లందు పట్టణ ఎస్ హెచ్ ఓ ఎస్సై సూర్యం ఎస్సై హసీనా సిబ్బంది ఆధ్వర్యంలో వాహనములు తనిఖీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు డిఎస్పి . చంద్ర భాను మాట్లాడుతూ హెల్మెట్ పైన అవగాహన కల్పించడం జరిగింది. హెల్మెట్లు పెట్టుకోకపోవడం వలన ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది. అందరూ వాహనదారులు హెల్మెట్ వాడాలని సూచించారు. అతివేగంగా నెగ్లెట్ గా నడపరాదు అదేవిధంగా లైసెన్స్ లేకుండా పత్రాలు లేకుండా వాహనదారులు ఉండరాదు అటువంటి వారి పైన ఫైనల్ విధించడం జరుగుతుంది సూచించారు మారకద్రవ్యాలు గంజా







గుట్కా లాంటి సేవించరాదని యువతకుసూచించారు.